

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం, 21 ఆగస్టు 2025

8 పేజీలు


### ఆవిష్కాంధ్ర సాధనలో
### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
# ఓ మైలు రాయి

: మంత్రి నిమ్మల రామానాయుడు



-ప్రతి కుటుంబం నుంచి ఓపారిశ్రామికవేత్త రావాలి
 : ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- యువతను భవిష్యత్తు అవసరాలకు సిద్ధం చేయడం ప్రభుత్వ లక్ష్యం
 : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి
- విజన్ -2047లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
 : ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- ప్రతి ఇల్లు ఆవిష్కరణల కేంద్రంగా మారాలి
 : బూరుగుపల్లి శేషారావు
- ఆవిష్కాంధ్ర ప్రతిజ్ఞ చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆర్టీఐహెచ్ ప్రతినిధులు...
- ప్రత్యేక ఆకర్షణా ఆకట్టుకున్న పారిశ్రామిక,ఇన్నోవేషన్ స్టాల్స్

**ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా రానున్న రోజుల్లో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మన రాష్ట్రంలోనే లభిస్తాయని జిల్లాఇంఛార్జి మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆనం కళాకేంద్రం నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి మంత్రి నిమ్మలరామానాయుడు,రాష్ట్ర నైపుణ్య అభివృద్ధిసంస్థ ఛైర్మన్బూరుగుపల్లి శేషారావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కర్రి పద్మ శ్రీ, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి,ముప్పిడి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..ఏరాష్ట్రమైన అభివృద్ధి చెందాలంటే వ్యవసాయం, పరిశ్రమలు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్, లాఅండ్ఆర్డర్ బాగుండాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ హబ్గా మార్చాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సంకల్పమని.. ఇందులో భాగంగా

- తరువాయి 2లో..

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును
# వేగవంతంగా పూర్తి చేయాలి

– పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రాజప్ప, అధికారులు





**పెద్దాపురం,మేజర్న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల23న పెద్దాపురం పర్యటనకు అవసరమైన ఏర్పాటులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ పోలీస్, మున్సిపల్కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితరశాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4 ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలనుపరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత పెద్దాపురం-జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పీ4కు పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాలను, సామర్లకోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న పూర్ణ కళ్యాణమండపం ఇతర ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈనెల 23న స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, పెద్దాపురం తహసిల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి,డీఎస్పీశ్రీహరిరాజుఇతరఅధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ను
# మర్యాదపూర్వంగా కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ,మేజర్న్యూస్** : కేంద్రంలో ఎన్డీఏకూటమి బలపరిచిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిచంద్రాపురం పొన్నుస్వామిరాధాకృష్ణన్ను బుధవారం న్యూఢిల్లీలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా సేవలంది స్తున్న సి.పి.రాధాకృష్ణన్ అంతకుముందు ఝార్ఖండ్ గవర్నర్గా, తెలంగాణకు ఇన్చార్జ్ గవర్నర్గా, పుదుచ్చేరి రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ పనిచేశారు. ఈసందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యాదికుడు, సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న సి.పి.రాధాకృష్ణన్ ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందని, ఆయన అనుభవం దేశానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్కు జనసేన పార్టీ





మద్దతు తెలుపుతుందని, రాధాకృష్ణన్ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలకు
## తావులేకుండా అవసరమైన
# చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈనెల 27 నుంచి సెప్టెంబర్ 05 వరకు జరిగే 2025 వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలకు తావులేకుండా కాలుష్య రహితంగా మట్టి విగ్రహాలతో జరుపుకు నేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానికకలెక్టరేట్లో వినాయకచవితి ఉత్సవాలు నిమజ్జన కార్య క్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్అధ్యక్షతనరెవెన్యూ, మున్సిపల్, పోలీస్, కాలుష్య నియంత్రణ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పంచాయతీ, మత్స్యశాఖ,గణేశ్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం

- తరువాయి 2లో..

# చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

– ఐటీడీఏ పివో కట్టా సింహాచలం



**రంపచోడవరం, మేజర్న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యతో పాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సూచించారు. బుధవారం మారేడుమిల్లి మండలం దేవరపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్టు అధికారి పరిశీలించడం జరిగింది. ముందుగా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి

- తరువాయి 2లో..

# ఆవిష్కాంధ్ర సాధనలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఓ మైలు రాయి

మొదటిపేజీ తరువాయి

ఆవిష్కాంధ్ర దిశగా ఇవాళతొలి అడుగుపడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యువతలోని సృజనాత్మకతను వెలికితీసి.. వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఓ మంచి వేదికగా చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్ట పరిచేందుకు ఈ ఇన్నోవేషన్ హబ్ దోహదపడుతుందన్నారు. ఈహబ్ ద్వారా భవిష్యత్తులో ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త పుట్టుకొస్తారనడంలో ఎటువంటిసందేహం లేదన్నారు. గోదావరి జిల్లాలు వ్యవసాయ ఆధారిత జిల్లాలు అని.. ఈ ఇన్నోవేషన్ హబ్ ద్వారా రానున్న రోజుల్లో పారిశ్రామిక రంగంలోనూ గోదావరి జిల్లాలు ముందు వరుసలో నిలబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్లు లేక, డీఎస్సీ నోటిఫికేషన్లు రాక యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దూర మయ్యారని పేర్కొన్నారు. ఆనాడు యువత డ్రగ్స్ కు విపరీతంగా బానిసలుగా మారడంతో రాష్ట్రం గంజాయి ఆంధ్రప్రదేశ్ గా మారిపోయిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆవిష్కాంధ్రప్రదేశ్గా మార్చివేస్తూ.. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కేంద్రబిందువుగా రాష్ట్రాన్ని మార్చడం జరుగుతోందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిననాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన పొదుపు సంఘాలు నేడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. ఒకప్పుడు ఇంజనీరింగ్ చదవాలంటే పొరుగు రాష్ట్రాలకు వెళ్లవలసి ఉండేదని.. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాటి ముందుచూపుతో రాష్ట్రంలో 300 ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయని గుర్తుచేశారు. సాఫ్ట్ వేర్ అంటే పూనే, చెన్నై, బెంగుళూరు అనుకునే రోజుల్లో.. వాటన్నిటినీ మించి సైబరాబాద్ ను సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. పాలకొల్లు నుంచి విశాఖ వెళ్లాలంటే ఒకప్పుడు 14 నుంచి 18 గంటల సమయం పట్టేదని.. కానీ ఆనాడు వాజ్ పేయి గారి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేషనల్ హైవేలు నిర్మించడంతో కేవలం 5 గంటల్లోనే ప్రయాణం చేయగలుగుతున్నామని మాట్లాడారు. ఇలా ఓ విజన్తో చంద్రబాబునాయుడు చేసే ఆలోచనలు.. పదేళ్ల తర్వాత ప్రజలకు మంచి ఫలాలు అందిస్తుంటాయని చరిత్రనే చెబుతోందన్నారు. అలాగే ఈ ఆవిష్కాంధ్ర కూడా భవిష్యత్తులో మంచి ఫలాలు అందిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. మారుతున్న కాలానుగుణంగా మనం కూడా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థినీ భవిష్యత్తు అవసరాలకు సిద్ధం చేయడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇవాళ మనం చూస్తున్న నేషనల్ హైవే ప్రాజెక్టులకు పీపీపీ విధానంలో నాంది పలికింది వాజ్ పేయి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితంగా దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో నేడు ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఏర్పాటు అవుతుందన్నారు. అలాగే చంద్రబాబునాయుడు విజన్లో భాగంగా ప్రవేశపెట్టిన ఈ ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకు వెళు తుందని, నిరుద్యోగ నిర్మూలనకు దోహదపడుతుందని చెప్పుకొచ్చారు. చంద్రబాబునాయుడు ముందు చూపుకు ఆకాశమే హద్దు అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విజన్ – 2047తో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళుతున్నారని చెప్పారు. యువతకు పెద్దసంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పించాలనే తపనతో దేశవిదేశాలన్నీ తిరుగుతూ.. మన రాష్ట్రానికి పెట్టుబడులను, పరిశ్రమలను తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కావున యువత చక్కగా చదువుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి విజన్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు

–ఆవిష్కరణ ఆంధ్ర ప్రతిజ్ఞ

"ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఇల్లు ఒక వ్యవస్థాపకుడిని మరియు మార్పుకు దారితీసే వ్యక్తిని పెంచగలదని తెలుసుకుని, నా కుటుంబం యొక్క బలాన్ని నేను నమ్ముతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను." "నా కుటుంబంలోని ప్రతి సభ్యుడిని కలలు కనడానికి, నేర్చుకోవడానికి మరియు అర్థవంతమైనదాన్ని నిర్మించడానికి ప్రోత్సహిస్తానని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను." "నేను నేర్చుకుంటూనే ఉంటానని, ఆసక్తిగా ఉంటానని మరియు నా జ్ఞానాన్ని పంచుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను – ఎందుకంటే ఒకరు నేర్చుకున్నప్పుడు, మొత్తం కుటుంబం అభివృద్ధి చెందుతుంది." "ఒక కుటుంబం, ఒక వ్యవస్థాపకుడు" అనే కలను సాకారం చేసుకునేందుకు, నా కుటుంబంతో కలిసి, మనం వ్యవస్థాపకులు–ఆవిష్కర్తలు, బిల్డర్లు మరియు ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండటానికి కృషి చేస్తామని నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను". ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ, సోము వీర్రాజు, గ్రీన్ కోర్ చైర్మన్ జీ.రాంబాబు, నన్నయ యూనివర్సిటీ వీసీ వి. ప్రసన్న, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఛాన్సలర్ కే వి వి సత్యనారాయణ రాజు (చైతన్యరాజు) , ఆదిత్య యూనివర్సిటీ చైర్మన్ శేషారెడ్డి, గెయిల్ ప్రతినిధి కేవీఆర్ రావు, ఓఎన్జీసి ప్రతినిధి కే వి కే రాజు, తాడేపల్లిగూడెం ఎన్ఐటి ప్రతినిధి రవికిరణ్ శాస్త్రి, వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రతినిధిగా డీన్ డా ఎస్. సూర్య కుమారి, పలు విద్యార్థిని విద్యార్థులు, ఆర్టీఐహెచ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత సభ వేదికకు చేరుకున్న ప్రతినిధులు, అధికారులు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి, అక్కడ ప్రదర్శించిన వాటిని ఆసక్తిగా గమనించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా చేసిన ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

– 7 గురు అరెస్ట్, రూ.6,200 స్వాధీనం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురం కోటేరు పుంత రోడ్డులో ఎస్ఐ ఎస్.రాము వారి సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో 7 గురు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి 6,200 నగదు స్వాధీనం చేసుకుని వారిపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఎవరైనా పేకాట కోడిపందాలు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు

## జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్లో ప్రమాదం

– మహిళకు తీవ్ర గాయాలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ బస్సు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక మహిళకు తీవ్ర గాయాల య్యాయి. మహిళ కాలు నుజ్జు నుజ్జు అయిపోయింది. ప్రమాదం జరిగిన గంట వరకు ఆ మహిళ ప్రమాదం జరిగిన చోటనే ఉండి ఆర్తనాదాలు చేసింది. అయినా 104 అంబులెన్స్ అందుబాటులో లేక రాలేదు. ఆ తరువాత కొంత సేపటికి చుట్టుప్రక్కల వారు సహాయంతో ఆసుపత్రికి తరలించారు.

## 23న "వర్షాకాలంలో ఆరోగ్యం" పై స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

– ముమ్మరంగా నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**కాకినాడ, మేజర్న్యూస్ :** ఈ నెల 23వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను "వర్షాకాలంలో ఆరోగ్యం" (విశీఅంశీశిఅ ఎన్ర్తఅవఅవ) థీమ్తో ముమ్మరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో వర్షాకాలంలో ఎదురయ్యే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణా చర్యలను విస్తృత ప్రజాభాగస్వామ్యంతో నిర్వహించాలని ఆయన సూచించారు.

అన్ని పట్టణ, గ్రామీణ ఆవాసాల్లో డ్రెన్లు, నల్లాలు, మురుగుకుంటలను శుభ్రపరిచేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్, దోమల బ్రీడింగ్ ప్రదేశాలలో మశక నాశక రసాయనాలు వెదజల్లడం నిర్వహించాలని తెలిపారు. ఇంటింటి సందర్శనలతో కలుషిత నీటి వల్ల, కీటకాల వల్ల ప్రబలే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని, త్రాగునీటి వనరులను శు ద్ధతను తనిఖీచేసి, క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. పాఠశాలల్లోనూ, రచ్చబండలు, సామూహిక కూడళ్ల వద్ద చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై వివరించాలన్నారు. వైద్య, పాఠశాల విద్య, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల సమన్వయంతో, స్వచ్ఛంధ సంస్థలు, స్వయంసహాయక బృందాలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల సహకారంతో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రభావవంతంగా నిర్వహించాలని కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

## చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

మొదటిపేజీ తరువాయి

ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఆశ్రమ పాఠశాల చుట్టుపక్కల పరిసరాల్లో దోమలు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఒకటికి రెండుసార్లు విద్య అర్థమయ్యేలా బోధించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం విద్యార్థులకు మెనూ పక్కాగా అమలు చేయాలన్నారు. పాలు,గుడ్లు,కోడి మాంసం, కూరగాయలు, నిత్యావసర సరుకులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులు ఇండ్లకు వెళ్లి రాని వారిని ఒక వారం లోపు తిరిగి పాఠశాలకు ఉపాధ్యాయులు తీసుకురాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట ప్రధానోపాధ్యాయులు డొక్కులూరి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రంపచోడవరం మండలం పెద్దగెడ్డాడ మండల పరిషత్ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది ముందుగా ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందినది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.

## ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టాలకు తావులేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈసందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ట వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ఘాట్ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను కాలుష్య రహితంగా నిర్వ హించుకునేలా అధికారుల ందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలను విజయవంతం చేయాలన్నారు. వినాయక చవితి ఉత్స వాలను పర్యావరణానికి హాని కలవకుండా మట్టి విగ్రహాలు బాణా సంచా నిర్వహణసమర్థఏర్పాట్లు నడుమ శాంతియుతంగా జరుపుకు నేలా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, నిర్వహణ సంఘాల వారిచే సమా వేశాలు ఏర్పాటు చేయాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు విస్తృత అవగాహన కల్పిం చాలని ఆయన సూచించా రు. నవరాత్రులకు గణేశ్ మందిరాలు, విగ్రహాలు రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రతిష్టించేలా చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో గణేష్ మందిరాలు ఏర్పాటుకు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు, విద్యుత్, అగ్నిమాపకశాఖల నుంచి అనుమతి తప్పనిసరన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నా రు. సాధ్యమైనంతవరకు శబ్ద కాలుష్యం, జల, వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని ఆయన సూచించారు. గణేష్ ఉత్సవ మందిరాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వినా యక చవితి ఉత్సవాలు, అనంతరం నిమజ్జన కార్యక్రమాల్లో ఎటువ ంటి అవాంఛిత సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. గణేష్ మందిరాల వద్ద ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన రోజుల్లో ఊరేగింపుల కోసం, వారు ఏ రోడ్ల గుండా వెళతారో సంబంధిత పోలీసు శాఖ నుండి ముందుగానే అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం కోసం ఎంపిక చేసిన ప్రాంతం రూట్ల లో ఊరేగింపు జరిగేలా చూసుకోవాలన్నారు. నిమజ్జన పాయింట్ వద్ద ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. కోనసీమ జిల్లాలో వినాయక మందిరాలను ఏర్పాటు చేసేందుకు సింగిల్ విండో సిస్టం అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ప్రసంగిస్తూ వినాయక చవితి రోజున సుమారుగా 30 వేల మంది యాత్రికులు అయినవిల్లి వినాయక ఆలయాన్ని సందర్శిస్తారని, స్వామి దర్శనం కోసం 'క్యూ' లైన్లు, పాలు, భోజనం వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వినాయక చవితి రోజున రద్దీని నియంత్రించడానికి వన్ వే ట్రాఫిక్ ను ప్రకటించాలన్నారు. గణేష్ విగ్రహం నిర్మించిన దేవాలయాలు మరియు మండపాల వద్ద పారిశుధ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలను శాంతియు తంగా సమున్నితంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరాలుగా తలెత్తిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అంతరాయం కలగకుండా దిద్దుబాటు చర్యలు చేపట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ కొత్త మాధవి అయినవిల్లి దేవాలయం ఈవో భవాని, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు సక్సెస్

- ఏడాది పాలనలోనే ప్రజా మన్ననలు పొందాం
- ఇదే స్ఫూర్తితో ముందు కెళదాం.. ప్రజలతో మమేకమవుదాం
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన

**టిడిపి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, గన్ని కృష్ణ**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం అయ్యిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు కాలంలోనూ పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ లు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తొలుత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి పార్టీ పట్ల ప్రజలునమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించారని, వారి నమ్మకం వమ్ము కాకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే హామీలన్నీ అమలు చేసి ప్రజల ఆశీస్సులు పొందామన్నారు. స్వర్ణాంధ్ర సృష్టికర్త, అనుభవశాలి అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా రేయింబవళ్లు పనిచేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి పాలన పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇదే ఉత్సాహంతో ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్,బూత్ ఇన్చార్జులు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ, వైసిపి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గంలోని అన్ని కొత్త కమిటీలను పరిశీలకుల ఆధ్వర్యంలో విజయవంతంగా నియమించామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రపురం నియోజవర్గ పరిశీలకులు గన్ని కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేయలేని అభివృద్ధి, సంక్షేమం ఏడాది కాలంలోనే చేసి చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో గాడి తప్పిన ఆర్థిక పరిస్థితిని సరిచేసి సుపరి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు మెండైన సంతోషంతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు తెచ్చేందుకు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ రఘునాథ్ జ్ఞాపకార్థం...బార్ అసోసియేషన్‌కి రూ.2 లక్షలు విరాళం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ బార్ అసోసియేషన్ భవనంలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు లాయర్ రఘునాథ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాజేంద్ర రెండు లక్షల విరాళాన్ని బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు లకు అందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మంచి న్యాయవాదిగా రఘునాథ్ పేరు ప్రఖ్యాతులు సాధించి ఇటీవలే స్వర్గస్తులయ్యారని, ఆయన జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రాజేంద్ర బార్ అసోసియేషన్‌లో వెలుగులు నింపడానికి సోలార్ ప్రాజెక్టు కోసం రూ.రెండు లక్షలు విరాళంగా ఇవ్వడం ఆనందించదగ్గ విషయం అన్నారు. కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో సోలార్ వినియోగం పెరగాలని, బార్ అసోసియేషన్ భవనంలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రాజేంద్ర సహకరించడం అభినందించదగ్గ విషయం అన్నారు.దాత రాజేంద్ర మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అంటే తమ కుటుంబానికి చాలా గౌరవమని, తన తండ్రి లాయర్‌గా మంచి పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన పేరు మీద లాయర్లకు గుర్తుండిపోయేలాగా విరాళం అందించాలనే సంకల్పంతో తమ కుటుంబం ఈ విరాళాన్ని అందించామన్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, భవనంపై సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తే అసోసియేషన్‌కు సొమ్ము ఆదా అవుతుందని, దీనివల్ల మంచి జరుగుతుందని ఉద్దేశంతో ఈ విరాళాన్ని ప్రకటించామన్నారు. అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం కృషితో మరిన్ని నిధులు సమకూర్చి త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయ్యాలని లాయర్లు కోరారు. లాయర్ రఘునాథ్ కుమారుడు రాజేంద్రకు బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పలువురు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్‌బిఐ ఆధ్వర్యంలో కాకినాడలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్థిక చేరిక, సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ మరియు వినియోగదారుల రక్షణపై అవగాహనను ప్రోత్సహించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఆర్థిక చేరిక మరియు అభివృద్ధి విభాగం కాకినాడలో క్షేత్ర స్థాయి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మహన హాజరయ్యారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ బి.జి.ఆర్.నాయుడు, కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఆర్.గణేష్, ఎస్‌బిఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్.ఎస్.వి.ప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రియంవద, సైబర్ సెక్యూరిటీ సిఐ రామ్ కుమార్ మరియు నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ వై.సోమి నాయుడు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రైతులు, స్వయం సహాయక బృందం సభ్యులు, విద్యార్థులు మరియు సీనియర్ సిటిజన్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్‌బిఐ మరియు భాగస్వామ్య సంస్థల నుండి రిసోర్స్ పర్సన్లు జాతీయ హెల్ప్‌లైన్ 1930/14448 ద్వారా మోసాలను నివేదించడంపై ప్రాధాన్యతనిస్తూ సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు మరియు సైబర్ అవగాహన; పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై మరియు అటల్ పెన్షన్ యోజనతో సహా సామాజిక భద్రతా పథకాలు; ఆర్‌బిఐ



ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ పథకం కింద వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం; క్లెయిమ్ చేయని డిపాజిట్లను గుర్తించడం మరియు క్లెయిమ్ చేయడం కోసం యుడిజిఎఎం పోర్టల్ వాడకం అంశాలపై సెషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా మహన మాట్లాడుతూ, ఆర్థిక సాక్షరత ప్రతి ఇంటిని శక్తివంతం చేస్తుందని, ప్రజలను మోసాల నుండి రక్షించాలని, డిజిటల్ యుగంలో సమర్థవంతమైన ఆర్థిక ఫలితాలు తీసుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రశ్నోత్తరాల ఇంటరాక్టివ్ సెషన్‌తో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో రైతులు, స్వయంసహాయక సమూహాల సభ్యులు, విద్యార్థులు, వృద్ధులు సహా వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు.

# 'ఆదిత్య'లో సద్భావన దివస్-2025




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో సద్భావన దివస్ అత్యంత ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ఈ జాతి అభివృద్ధికి ఆయన అందించిన సహకారం, దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్ళడానికి ఆయన చేసిన సామాజిక మరియు ఆర్థిక పనికి, సద్భావన దివస్ ఉనికిలోకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నిజాయితీ పరుడు మరియు ప్రభావంతమైన వ్యక్తి, అతను దేశాన్ని ఆధునికత వైపు నడిపించారు. పాఠశాలలను అభివృద్ధి చేశారు, మరియు యువకులకు మద్దతు ఇచ్చారు. సద్భావన దివస్ జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. సద్భావన దివస్ యొక్క ప్రధాన ఇతివృత్తం అన్ని మతాలు మరియు భాషల ప్రజల మధ్య జాతీయ సమైక్యత మరియు మత సామరస్యాన్ని ప్రోత్సహించడం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ యమ్.శ్రీనివాస్, పి.సురేఖ దేవి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# 'ఇస్కాన్' పోటీలలో ఆదిత్య స్కూల్ అశోక్ నగర్ బ్రాంచి విద్యార్థుల ప్రతిభ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా కాకినాడ 'ఇస్కాన్'లో నిర్వహించిన పోటీలలో ఆదిత్య స్కూల్ అశోక్ నగర్ బ్రాంచ్ విద్యార్థులు ఎంతో ప్రతిభను కనబరచారు. ఈ పోటీలలో 9వ తరగతి ఎ.లక్ష్మిప్రియ–వ్యాసరచనలో మొదటి బహుమతి, నృత్య ప్రదర్శనలో రెండవ బహుమతి, యల్.కె.జి.వి. భార్గవ్ వేషధారణ పోటీలో మొదటి బహుమతి మరియు 4వ తరగతి కె.అక్షయ – పాట్ మేకింగ్ పోటీలో రెండవ బహుమతి, 4వ తరగతి కె.రాధ, 1వ తరగతి డి.సుమేధ – చిత్రకళ పోటీలో కన్సొలేషన్ బహుమతులను గెలుచుకున్నారు.ఆదిత్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి విజేతలం దరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాఠశాల స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఆరు బహుమతులు గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు ఇంకా మరెన్నో రంగాలలో ప్రతిభను కనపరచాలని ప్రిన్సిపాల్ ఆర్.శ్రీవిద్య విజేతలను అభినందించారు. ఇందుకు గాను సహాయ సహకారాలను అందించిన 'ఇస్కాన్' వాలంటీర్ ఎల్.రమకి కృతజ్ఞతలు తెలియజేసారు.

## మరో మూడు రోజులుపాటు చించినాడ వంతెన జాతీయ రహదారి పనులు

– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** చించినాడ వంతెన 216 జాతీయ రహదారి మరమ్మత్తు పనుల నిమిత్తం మరో మూడు రోజులపాటు వంతెనపై పూర్తిగా రాకపోకలను నిలుపుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. చించినాడ వంతెన వద్ద మరమ్మతు పనులు, బేరింగ్ రీప్లేస్‌మెంట్ పనుల కోసం ట్రాఫిక్ నియంత్రణ కొరకు (బ్లాకు) ఈనెల 21వ తేదీ 22వ తేదీ 23వ తేదీ వరుసగా మూడు రోజులు ఉదయం 10:00 నుండి రాత్రి 08:00 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున చించినాడ 216 జాతీయ రహదారి వెంబడి పర్యటించే వాహనదారులు ఈ విషయాన్ని గమనించిపూర్తిగా సహకరిస్తూ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఒక్కరూ మలేరియా, డెంగీ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** దోమ కాటుతో జరిగే నష్టాన్ని గుర్తించడంతోపాటుగా కీటక జీవిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరూ మలేరియా, డెంగీ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరి యా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పిం చారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 1897లో ఆడ ఎనాఫిలస్ దోమల ద్వారా మలేరియ వ్యాప్తి చెందుతుం దని కనుగొని ప్రపంచ మానవాళికి సర్ రోనాల్డ్ రాస్ చేసిన సేవ మరువలేనిదని, 1902లో ఆయనకు నోబెల్ బహుమతి లభించిందని కొనియాడారు. తదుపరి జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వ రరావు మాట్లాడు తూ సర్ రోనాల్డ్ రాస్ కృషి వలన మనం దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అదుపు చేయడానికి చర్యలు చేపట్టగలిగామని, మనం అందరం కూడ దోమల పెంపకాన్ని నివారించి, మన పరిసరాలను శుభ్రంగా ఉంచి, ఆయన కలను సాకరం చేయడానికి కృషి చేయాలని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముమ్మిడివరం అర్బన్ హెల్త్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. రోనాల్డ్ రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారన్నారు. దోమ మనిషిని కుట్టినపుడు మలేరియా పరా న్నజీవి మనిషి శరీరంలోకి ప్రవేశి స్తుందన్నారు. ఈ క్రిమి స్పోరో జాయిట్గా మారు తుందనీ. ఇవి మీరో జాయిట్స్ గా మారి కాలే యంఎర్రరక్త కణాలలోకి ప్రవేశి స్తాయన్నారు. మీరోజాయిట్స్ దశలో మలేరియా వ్యాధి లక్ష ణాలు కనిపిస్తాయన్నారు. ఆడ ఎనాఫిలిస్ దోమ వలన మానవులకి మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని కనుగొన్న సర్ రోనాల్డ్ రాస్ని 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20న దోమల దినోత్సవం జరుపు కుంటామన్నారు. 1897లో బ్రిటీష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ ఆడ అనాఫిలిస్ దోమలు మనుషుల మధ్య మలేరియాను వ్యాపింపజేస్తాయని కనుగొన్న స్మారకార్థం ఆగస్ట్ 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటార న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యలయ సిబ్బంది, ముమ్మిడివరం అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో చందర్రావు

**గండేపల్లి, మేజన్న్యూస్ :** గండేపల్లి మండలంలో శ్రీ శక్తి భవన్ నందు బిసి కార్పొరేషన్ వారిచే నిర్వహించబడుచున్న ఉచిత "కుట్టు శిక్షణా" కేంద్రమును బుధవారం మం డల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె. చంద్ర రావు తనిఖీ చేసి యున్నారు. తనిఖీలో భాగంగా శిక్షణ పొందుచున్న మహిళలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని యున్నారు. కుట్టు మిషన్లు సరిగా పనిచేయకపోవడం వలన రిపేరు చేయించవలసినదిగా శిక్షణా మహిళ పొందుచున్న కోరియున్నారు. కుట్టుమెషిన్ ఆయిల్ మరియు అదనపు సూదులు సరఫరా చేయించవలసి నదిగాను మరియు తగినంత మెటేరియల్, కత్తెరలు సరఫరా చేయించగలసినదిగా కోరియున్నారు. మరియు గత రెండు నెలల నుండి శిక్షణ యిస్తున్న ట్రైనర్స్కు చెల్లించవలసిన వేతనములను ఇప్పించవల సినదిగా కోరియున్నారు. సదరు విషయమై మండల పరిషత్ అభివృద్ధి



అధికారి వారు వారి సమస్యలను ఉన్నత అధికారులకు తెలియపరచి తగు చర్యలు తీసుకుంటామని తెలియపరిచినారు.

# జెఎన్టీయుకెలో 'ఆవిష్కాంధ్ర' ప్రత్యక్ష ప్రసారం





కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 'ఆవిష్కాంధ్ర' కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించింది. జెఎన్టియుకె ప్రాంగణంలో బుధవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఆవిష్కాంధ్ర పథకం'ను ప్రత్యేక ప్రసారమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆవిష్కరణ, స్వయం సమృద్ధి మరియు పారిశ్రామికతకు ప్రోత్సాహం కల్పించే చారిత్రాత్మక అడుగుగా 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' అనే దూరదృష్టి నినాదంతో ఆవిష్కాంధ్ర పథకాన్ని ప్రారంభించడం జరిగింది. జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జెఎన్టియుకె)లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా వివిధ విభాగాల నుండి 1200కి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు ఆన్లైన్ వేదికగా మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో కనీసం ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలపర్చ వచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సామర్థ్య వృద్ధి, సీడ్ ఫండ్స్, ఇంక్యుబేషన్ సహాయం, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానం వంటి అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ, తయారీ, సేవలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ వంటి రంగాలలో స్టార్టప్స్ మరియు ఆవిష్కర్తలకు విస్తృత అవకాశాలు లభిస్తాయన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిఎస్ఆర్కె.ప్రసాద్ ప్రత్యక్షంగా పాల్గొని ఈ పథకం సామాజిక మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందని, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్త పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తుందని మరోసారి స్పష్టం చేస్తూ రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం ఆవిష్కాంధ్ర-ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాన్ని సాధించడానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ను కూడా ప్రారంభించింది. దీనికి ఐదు సెంటర్లు ఉన్నాయి. అవి విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం. రాజమండ్రిలో ఉన్న సెంటర్కు జెఎన్టియుకె నాలెడ్జ్ పార్ట్నర్గా ఉంది. నాలెడ్జ్ పార్ట్నర్గా జెఎన్టియుకె కాబోయే పారిశ్రామికవేత్తలకు కావాల్సిన మెంటార్షిప్, సాంకేతిక సహకారం, మౌలిక సదుపాయాలను యూనివర్శిటీ నుండి అందజేయడం జరుగుతుంది.జెఎన్టియుకెలో జరిగిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఇన్నోవేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ.గోపాలకృష్ణ పర్యవేక్షించగా, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.మోహన్రావు విద్యార్థులందరూ హాజరు కావడానికి కృషి చేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు అందజేశారు.

# 26న ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశం కొరకు మూడవ విడత దరఖాస్తుల ఆహ్వానం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఐటిఐ జగ్గంపేటలో 2025-26 విద్యా సంవత్సరం గాను మిగిలిన సీట్ల భర్తీకి మూడవ విడత ప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.ఆర్.ఆర్. కృష్ణన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎల్.ఆర్.ఆర్. కృష్ణన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐ జగ్గంపేట నందు ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ మరియు సివిల్ ట్రేడ్స్ కలవన్నారు. కావున అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారము తేది. 26-08-2025 సాయంత్రం 5.00 లోపు iti.ap.gov.in అనే వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆ యొక్క ప్రింట్ కాఫీతో పాటు,ఒరిజినల్ సర్టిఫికెట్స్, టికెట్స్ యొక్క నకలు,పాస్ పోర్ట్ సైజు ఫోటోతో జగ్గంపేట ప్రభుత్వ ఐ.టి.ఐలో వెరిఫికేషన్ చేయించు కోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించని యెడల ఆయొక్క దరఖాస్తు చెల్లుబాటు కాదన్నారు.పూర్తి వివరాలకు 944026 2266, 8142345444, సంప్రదించాలని సూచించారు. ముఖ్య ంగా ఆన్లైన్లో వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా కౌన్సిలింగ్కు హాజరుకావాలని సూచించారు.

# ముసలమ్మ జాతరను ప్రారంభించిన బిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ముసలమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామం సస్యశ్యామలంగా ఉందని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. బుధవారం పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ముసలమ్మ తల్లి జాతర మహోత్సవాలను డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కొబ్బరికాయ కొట్టి అమ్మవారికి గజమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదా యంగా వస్తున్న శ్రీ ముసలమ్మ తల్లి అమ్మవారి జాతర ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల గ్రామం చాలా సస్యశ్యామలంగా ఉంటుందని అదే విధంగా ఎవరికీ కష్టం వచ్చినా అమ్మవారికి మొక్కు చెల్లించుకుంటే వెంటనే సమస్యలు పరిష్కారం అవుతుందని ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛను పునరుద్ధరణ కొరకు మరొక అవకాశం

**- ఎంపీడీవో కే.చంద్ర రావు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలంలో 2025 జనవరి నుండి వివిద తేదీల యందు రివెరిఫికెషన్ చేసిన వికలాంగుల పింఛను దారులలో 133 మందికి వివిధ కారణములతో అనర్హులుగా గుర్తించి పింఛన్లు నిలుపుదల చేయుచూ సచివాలయముల ద్వారా నోటీసులు జారీ చేయబడినవి. అయితే ప్రభుత్వం వారు ఈ విధముగా నిలుపదల చేయబడిన ఫించను దారుల యందు అర్హులు ఏవరైనా ఉన్నట్లైన యెడల వారి ఫించను పునరుద్దరించు కొనుటకు మరొక అవకాశం కల్పించినారు. వారు సచివాలయముల ద్వారా నోటీసులు అందిన 30రోజులలోపు మండల పరిషత్ కార్యాలయము నందు రివెరిఫికెషన్ కొరకు ధరఖాస్తు చేసుకొనవచ్చునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. చంద్ర రావు తెలియజెసియున్నారు. ధరఖాస్తు దారులు ధరఖాస్తుతో పాటు ఆధార కార్డు నకలు, సదరం సర్టిఫికేట్ నకలు మరియు నోటీసు జత చేసి ధారఖాస్తు చేసుకొనవలెనని తెలియజేయడమైనది.

# షెడ్యూల్ కులాల సహకార సంఘాలకు నూతన జవసత్వాలు తీసుకువచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు

– మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** షెడ్యూల్ కులాల సహకార సంఘాలకు నూతన జవసత్వాలు తీసుకుని వచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందని రాష్ట్ర మాల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షులు పెదపూడి విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సంఘ ప్రతినిధులు అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు స్వీకరించారు. అనంతరం అంబాజీపేట గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తదుపరి పంచాయతీరాజ్ అతిథి గృహం నందు పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి బోవు భవిష్య కార్యాచరణ ప్రణాళికలను గూర్చి విశదీ కరించారు గత ఐదు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ పూర్తిగా నిర్వీర్యమైందని, నూతన జవసత్వాలను తీసుకొచ్చే దిశగా కూటమి ప్రభుత్వం దళితుల డిమాండ్కు అనుగుణంగా కార్పొరేషన్ ద్వారా తొలి విడతలోనే రూ.340 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. తద్వారా ఎస్సీ యువతలో ఆర్థిక అక్షరాస్యత ఆర్థిక సపోర్టుకు చర్యలు తీసుకుంటూ స్వర్ణాంధ్ర 2047 నాటికి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త, ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే సంకల్పానికి నిదర్శనంగా మాల యువతను వ్యాపారవేత్త పారిశ్రామిక వేత్తగాను ప్రోత్సహించేందుకు బలమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా లాభదాయకమైన వ్యాపార వేత్తగా ఎదిగేందుకు ఇంకిమ్యేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అన్ని విధాలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైనవారికి రాయితీతో కూడిన రుణాలు మంజూరు చేస్తూ ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ విభాగం ద్వారా స్థానికంగా సిరిపల్లిలో 30 మంది మహిళలకు స్వయం ఉపాధిని కల్పించే దిశగా టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 330 మందికి టైలరింగ్‌లో శిక్షణ మరియు 17 ట్రేడులలో 2వేల మందికి మూడు కోట్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపార పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. ఎస్సీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చిన్న చిన్న వ్యాపారాలు దగ్గర నుండి పెద్ద వ్యాపారవేత్తలుగా స్వయం ఉపాధి దిశగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఆకాంక్షలకు అనుగుణంగా రాబోయే రోజులలో రుణాల పరిధిని పెంచుతూ సబ్సిడీలతో యూనిట్ల మంజూరుకు కృషిచేస్తామన్నారు. మాలల అవసరాలు, ఆకాంక్షలు తెలుసుకొని వారి ఆర్థిక ప్రగతికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఎస్సీల ఆత్మగౌరవానికి భంగం కలగకుండా వారిపై జరుగుతున్న దాడుల పట్ల వెంటనే స్పందిస్తూ బలమైన ప్రతిస్పందన కల్పించి ప్రభుత్వం నిబద్ధతను చాటుకుంటుందన్నారు. యువతకు శిక్షణ ద్వారా అర్హత సర్టిఫికెట్లు పొంది రాయితీలతో కూడిన యూనిట్ల స్థాపనకు ముందుకు రావాలన్నారు. ఎస్సీలకు ఆర్థిక సపోర్టును అందించి బలమైన పునాదిని వేసేందుకు వ్యాపార పరిజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చెల్లి అశోక కుమార్, మద్దా మని, కొల్లాబత్తుల అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఫోక్స్ పేట పంచాయతీ ఉపసర్పంచ్ కారం సురేష్ బాబు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట పంచాయతీ పరిధిలోని కె ఎర్రంపాలెం ప్రాథమిక పాఠశాల, ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఉప సర్పంచ్ కారం సురేష్ బాబు బుధవారం సందర్శించారు. పాఠశాలలో టీ.డీ, స్పెషల్ డ్రైవ్ వ్యాక్సిన్ వివరాలు అడగగా 43 మంది 10 సంవత్సరాలు, 16 సంవత్సరాలు పిల్లలకు గాను 20 మంది పిల్లలకు టీ.డీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, అదేవిధంగా 220 మంది పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా 9 మంది పిల్లలకు కళ్ళజోళ్ళు కొరకు అధికారులకు పంపించడం జరిగిందని కంటి సహాయ వైద్యులు శ్యాంకుమార్ తెలియజేసారు. హిమోగ్లోబిన్ శాతంతో బాధపడుతున్న పిల్లల గురించి అడగగా 7శాతం ఏటో 13శాతం బిలో అందరు పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని తెలియజేయడం జరిగింది. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, పిల్లలకు గోరువెచ్చని మంచినీరు అందించాలని సిబ్బందికి కారం సురేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, వార్డెన్, కంటి సహాయక వైద్యులు, ఏ.ఎన్.ఎం పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు సాటివారికి సహాయపడాలి

– కటకంశెట్టి బాబి

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ప్రతిఒక్కరు సమాజంలోని కష్టాల్లో ఉన్న సాటివారికి సహాయపడాలని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం కో–కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) పిలుపునిచ్చారు.

బుధవారం తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) జన్మదినం పురస్కరించుకుని కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురు గ్రామంలో కరప మాజీ ఎంపిపి గుల్లిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తమ అభిమాన నాయకుడు కటకంశెట్టి బాబి జన్మదిన వేడుకలను ఆర్భాటాలతో కాకుండా సేవా కార్యక్రమాలు ద్వారా నిర్వహించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. నడకుదురు గ్రామంలో ఉన్న వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధుల సమక్షంలో కటకంశెట్టి బాబి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కూటమి పార్టీల నాయకులతో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి వృద్ధులకు తినిపించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, రొట్టెలు



పంపిణీ చేశారు. అదేవిధంగా వృద్ధులకు భోజనాలు వడ్డించి వారి కడుపు నింపారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ప్రతిఒక్కరు సమాజంలోని కష్టాల్లో ఉన్న సాటివారికి సహాయపడాలని, ఈ రోజు తన జన్మదిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కటకంశెట్టి బాబి అభిమానులు పాల్గొన్నారు.

## కంటి, దంత వైద్యానికి మిషన్లు, పరికరాలు ఏర్పాటు

– ఐటిడీఏ పివో కట్టా సింహాచలం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కంటి సమస్యలు, దంత సమస్యలు పరిష్కరించేందుకు ఏఆర్ మిషన్లు, దంత సమస్యలు నివారించే విధంగా పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహా చలం మాట్లాడుతూ గిరిజన ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆధునిక 'ఏఆర్ మెషిన్' (కంటి పరీక్షల కోసం), 'డెంటల్ ఎక్స్‌రే పరికరం' ఐటీడీఏ ఆర్థిక సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ పరికరాల ద్వారా గిరిజన ప్రజలు కంటి చూపు లోపాలను కచ్చితంగా గుర్తించుకొని చికిత్స పొందాలని సూచించారు. అలాగే దంత సమస్యలను గుర్తించి చికిత్స చేయించుకో వచ్చునని అన్నారు. గిరిజన ప్రజలు కంటి, దంత సమస్యలకు సంబంధించిన వైద్యసేవలు కోసం దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రజల ఆరోగ్యం కొరకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏ ఆర్ మిషన్, డెంటల్ ఎక్సరే పరికరాలను ఉపయోగించుకోవాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు. ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది గిరిజన ప్రజలకు మెడికల్ పరికరాలను వినియోగించి మంచి వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పివో సింహాచలం సూచించారు.

## జమాల్ ఖాన్‌ని సన్మానించిన జర్నలిస్టులు




**చింతూరు, మేజర్ న్యూస్ :** ఏపీయుడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ 69వ ఆవిర్భావ సందర్భంగా బుధవారం జర్నలిస్టులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. ఆపద ఉన్నదని అడిగిన వెంటనే ఆదుకునేవాడు, విపత్తులు ఎక్కడ ఉంటే అక్కడ తాను ఆపద్బాంధవుడిగా సహాయ సహకారాలు అందించే జమాల్ ఖాన్ సేవలను కొనియాడుతూ జెకె సిటీ ట్రస్ట్ ద్వారా అనేకమందికి అగ్ని బాధితులకు తుఫాను ప్రభావంతో ఇల్లు కోల్పోయిన వారికి, వరదల కాలంలో నిస్సహాయులైన వరద బాధితులకు, వరదల సమయంలో రహదారులు నీట మునిగి రవాణా వాహనా లు నడిపే డ్రైవర్లకు స్వయంగా తానే భోజనాలు తయారు చేసి అన్నదానం చేస్తున్నారని అటువంటి మహోన్నత మనసున్న వ్యక్తిని ఈరోజు జర్నలిస్టుల ద్వారా అభినందిస్తూ సన్మానించటం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులు మాసినేని చంద్రశేఖర్, చదలవాడ విజయ్ కుమార్, షేక్ రియాజ్, ఎండి షౌకత్ అలీ, బెజవాడ నరేష్ కుమార్, కొడమంచిలి జీవన్ కుమార్, తమ్మినేడి రామారావు, బెజ్జంకి శ్రీనివాస్ ఈశ్వరచారి, రాచూరి చంద్రశేఖర్, షేక్ షాజహాన్ పాల్గొన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 42 లక్షలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 28 రోజులు కాలానికి రూ.1 కోటి 42 లక్షల 16 వేల 807లు; బంగారం 23 గ్రాములు; వెండి 670 గ్రాములు; పలు విదేశీ కరెన్సీ నోట్లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ డి.సురేష్ బాబు, డి.సతీష్ కుమార్, ఈవో బి.కిరణ్ ప్రసాద్ ఉన్నారు.

# సమాజ శ్రేయస్కరం వేదం - విశ్వనాథ గోపాలకృష్ణ




**కాకినాడ, మేజర్ న్యూస్ :** వేదం సమాజ హితాన్ని శ్రేయస్కరాన్ని కోరుకుంటుందని అందుకే వేదం ప్రతి ఒక్కరు శ్రవణం చేయాల్సిన కర్తవ్యం ఉందని రాష్ట్రపతి అవార్డు గ్రహీత మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ (రాజమండ్రి) అన్నారు. శ్రీమద్ ఆంధ్ర వేద శాస్త్ర పరిషత్ 71వ వసంతాల వేద సభ బుధవారం సాయంత్రం స్థానిక రామారావుపేటలో ఉన్న గాయత్రి మండపంలో పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ శ్రీరామ భగవతి అధ్యక్షతన జరిగింది. తొలుత గాయత్రి మాత చిత్రపటం ముందు శ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ జ్యోతి ప్రజ్వనులు చేశారు. అనంతరం సభలో వేద పండితుల ఉద్దేశించి గోపాలకృష్ణ ప్రసంగించారు. వేదాలు శాస్త్రాల పరమార్ధం అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే అన్నారు. వేదం బోధించిన మార్గంలో పయనిస్తే అనేక ప్రయోజనాలను మనం పొందగలమని అందరూ బాగుండాలన్నదే వేదాల సారాంశం అని చెప్పారు. సమాజ కళ్యాణం కోరుకునేదే వేదమని వేద విజ్ఞానం అపారమని దానిని అర్థం చేసుకోవడానికి వేదవ్యాస మహామునిచే సామాన్యుల కోసం భారతం వంటి అనేక గ్రంథాలను రచన చేసి అపూర్వ సంపదను అందించారని గోపాలకృష్ణ గుర్తు చేశారు. సనాతన వైదిక ధర్మాలు పాటించేవారిని గౌరవించడం మన అందరి ప్రధమ కర్తవ్యంగా ఆయన ప్రస్తావించారు. వేదాలలో అన్ని విషయాలను ప్రస్తావించబడిందని విపులీకరించారు.

భారత జ్యోతి అవార్డు గ్రహీత శ్రీ దత్తాత్రేయ వేద గురుకుల ప్రధానోపాధ్యాయులు గుల్లపల్లి శ్రీరామచంద్రమూర్తి ఘనపాటి (రాజమండ్రి )మాట్లాడుతూ వేద సభలు నిర్వహించడం ద్వారా సమాజానికి మరియు దేశానికి ఎంతో క్షేమకరమని అన్నారు. వేద పండితులు నడయాడిన ప్రాంతం సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉంటుందని అన్నారు. వేద సభలు వేద పండితులను సత్కరించుకోవడానికి వారిని పోషించుకోవడానికి అన్న భావన మంచిది కాదని, జీవితాంతం వేద పరిరక్షణకే వారి జీవితాలను అంకితం చేస్తారని, అటువంటివారిని సత్కరించుకోవడం ద్వారా భగవంతుని అనుగ్రహం తప్పక పొందగలమని శ్రీ సీతారామ చంద్ర ఘనపాటి అన్నారు. లౌకిక విద్య నభ్యసించేవారు చిన్నతనంలో అభ్యసించిన విద్యను వారి మస్తకములో ఉండదని అయితే వేదాధ్యయనము చేసే వారికి 20 సంవత్సరాల విద్య మస్తకములో ఉండడమే కాక నిత్యము పారాయణం చేయడం ద్వారా ఆ ప్రాంతం అంతా ఆరోగ్యకర వాతావరణం నెలకొనే ఉంటుంది అనడంలో సందేహం లేదని సీతారామచంద్ర ఘనాపాటి అన్నారు.

శ్రీమద్ ఆంధ్ర వేద పరిషత్ 71వ వేద సభలో పాల్గొనడం గొప్ప విషయంగా ప్రస్తావిస్తూ ఎందరో మహానుభావులు ఆధ్వర్యంలో నిర్వహించబడిందని గుర్తు చేస్తూ చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ శ్రీరామ భగవతి మాట్లాడుతూ త్వరలో కాకినాడలో భారీ ఎత్తున బ్రాహ్మణ గర్జన మహాసభను నిర్వహించదలిచామని చెప్పారు. కార్యదర్శి చల్లా శ్రీనివాస నిరంజన్ మాట్లాడుతూ వేద పండితులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ వేద సభలో సమాజలోకహితం కోరుకుంటూ వేద స్వస్తి చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పరిషత్ ఉపాధ్యక్షులు అయ్యగారి వెంకటేష్, నందమూరి వినోద్, వద్దిపర్తి సత్య మురళీరావు, భాను కుమార్, కప్పగంతుల వెంకట్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# దోమల దినోత్సవం సందర్భంగా రోనాల్డ్ రాస్‌కు నివాళులర్పించిన పెరవలి పిహెచ్‌సి సిబ్బంది



**పెరవలి, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 20 వ తేదీ బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా ఇందుకు కారణమైన రెనాల్ట్ రోస్ కు పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజనాల ప్రసాద్ మాట్లాడుతూ 1897లో భారతదేశంలో పనిచేస్తున్న రోనాల్డ్ రాస్, క్యూలిసిన్ దోమలు ఏవియన్ మలేరియా పరాన్నజీవి ప్లాస్మోడియం రెలిక్టమ్‌ను వ్యాపింపజేస్తాయని కనుగొన్నాడు మరియు మానవ మలేరియా పరాన్నజీవులు దోమల ద్వారా కూడా వ్యాపిస్తాయని సూచించాడు అన్నారు. 1902లో రోనాల్డ్ రాస్‌కు శరీరధర్మ శాస్త్రం లేదా వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది మలేరియాపై ఆయన చేసిన కృషికి, ఇది జీవిలోకి ఎలా ప్రవేశిస్తుందో చూపించి, తద్వారా ఈవ్యాధి మరియు దానిని ఎదుర్కోవడానికి ఉన్నపద్ధతులపై విజయవంతమైన పరిశోధనలకు పునాది వేసింది" అన్నారు. ఈసందర్భంగా ఆయనను గుర్తుతెచ్చుకుంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెరవలి వైద్యాధికారి రాజనాల ప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి అనంతరం, రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలవేసి గౌరవించడం జరిగినది.

# ఆదిత్య డిగ్రీ కళాశాలను సందర్శించిన జాంబియా విద్యాశాఖ ప్రతినిధులు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ను జాంబియా దేశానికి చెందిన విద్యావేత్తలు సందర్శించి, ప్రశంసించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.

జాంబియా దేశానికి చెందిన విద్యాశాఖ ప్రతినిధులు ఆదిత్య డిగ్రీ కళాశాలను సందర్శించారు. జాంబియాలోని ఆఫ్రికన్ నేషన్స్ ప్రాస్పెరిటీ ఫండ్ అధ్యక్షుడు మరియు వ్యవస్థాపకుడు డాక్టర్ ట్రెస్‌ఫోర్డ్ చోంబా, జాంబియా రుణాలు, స్కాలర్‌షిప్‌లు ప్రిన్సిపల్ ఆఫీసర్ కారోల్ కపేసా ముషోట, ,ఆఫ్రికన్ యూనియన్ ఎడ్యుకేషన్ పార్టనర్‌షిప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆలిస్ కెపెసా లు కాకినాడ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలను సందర్శించి ప్రశంసించారు. కళాశాలకు వచ్చిన నాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ తో పాటు, అటానమస్ స్టేటస్ ను తెలుసుకుని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడును అభినందించారు. కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ ల్యాబ్‌లను, ప్లేస్మెంట్ సెల్, మత్స్య ,జీవ రసాయన శాస్త్ర ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయాలను తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా జాంబియా విద్యా ప్రతినిధుల బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కోఆర్డినేటర్ జాఫర్ పాల్గొన్నారు.

## లక్ష్మీపురం పంచాయతీలో నెలకొన్న కరెంటు సమస్యలు పరిష్కరించాలి

**- విద్యుత్ సమస్యను అధికారులకు తెలిపిన ఎస్టీ సెల్ నాయకులు కణితి మధు**



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో విద్యుత్ సమస్యతో ఆగ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఎన్నో ఏళ్ల నుంచి నెలకొన్న కరెంటు సమస్యలను పరిష్కరించాలని మరియు కరెంటు స్తంభాల వైర్లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులు ఉండేటి రమేష్, కణితి మధు, ఉండేటి వెంకన్న తెలియజేశారు. మండల అధికారులు బుధవారం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కరెంటు సమస్యల గురించి స్వయంగా విచ్చేసి తెలుసుకోవడం జరిగింది. అలాగే పట్టుచీర గ్రామంలో త్రీఫేస్ నూతన కరెంటు లైన్ అందించడం కోసం విజిట్ చేయడం జరిగింది. మండల విద్యుత్ శాఖ అధికారులు ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారికి లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ తరఫునుంచి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు భూపతిరావు మోహన్‌రావు, సత్యం చింటూ, స్థానికులు కర్లపూడి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి ఆలయ అభివృద్ధికి విరాళాలు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయ అభివృద్ధికి బుధవారం రాజోలు మండలం, శివకోడుకి చెందిన లక్కింశెట్టి నూక వేంకట సత్య సూర్య నాగేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు అన్నదాన పథకమునకు రూ. 10,116లు, ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 10,116లు విరాళంగా అందించారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. దాతలకు ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

## ఏటిగట్లు, అక్విడెక్కులు పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, గోదావరి వరదలు నేపథ్యంలో ఏటిగట్లు, అక్విడెక్కులు పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని జలవనరుల ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని అన్నంపల్లి అక్విడెక్ట్ వరద స్టోరేజ్ రూము సందర్శించి ఇసుక బస్తాలు ఇతర మెటీరియల్ నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు భారీ వర్షాలు మూలంగా ప్రతి అధికారి అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఎక్కడ ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను మెలకువలను పాటించాలని స్పష్టం చేశారు. అక్విడెక్టులు పటిష్టతపై చేపడుతున్న రక్షణ చర్యలు ఆరా తీసి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సంబంధిత ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా స్థానికంగా పరిశీలనలో గమనించిన అంశాలపై పలు ఆదేశాలు జారీ చేసి వాటిని కూడా బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిశాంతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, జలవనరుల శాఖ ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు, తాసిల్దార్ సుభాష్ పాల్గొన్నారు.

# పెద్దల మార్గం శ్రేయోధాయకం - జోగారావు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పెద్దలు చెప్పే మాటలు వారు చూపించే మార్గంలో పయనించడం ద్వారా జీవితంలో ఉన్నత స్ధానాలను చేరుకోవడమే కాక శ్రేయోదాయకమైందని కాకుళవరపు జోగారావు అన్నారు. కాకుళవరపు రామకృష్ణారావు శత జయంతి వేడుకలు సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులతో కలిసినా ప్రత్యేక ఆత్మీయ సమావేశానికి కాకుళవరపు వెంకోబరావు అధ్యక్షత జరిగింది.కాకుళవరపు జోగారావు మాట్లాడుతూ పెద్దల హితవచనాలు హిమాలయాల వంటి చల్లగాను ఉన్నతంగానే ఉంటాయని, వాటి ఆచరణ కష్టమైనప్పటికీ వాటి ఫలితాలు జీవితాంతం మధురంగాను అందరితో ప్రశంసించే విధంగా ఉంటుందన్నారు. చిన్నతనంలో ఎంతో శ్రమిస్తే భవిష్యత్తు జీవితం బంగారమయం అవుతుందన్న పెద్దల మాటలు వినడానికి కష్టంగా ఉన్నప్పటికీ ఆచరణలో పెట్టించడానికి పెద్దలు ఎంతో శ్రమిస్తారని వారి విలువ అప్పుడు మనకు తెలియదని ఇప్పుడు ఆ మాటలు తలుచుకుంటే శరీరము రోమాంచనమవుతుందన్నారు. నేటి తరానికి ఆ విషయాలను ప్రస్తావించినప్పుడు పిల్లల సమాధానాలు కొంచెం బాధాకరంగా ఉంటున్నాయని జోగారావు అన్నారు. తమ జనకులు రామకృష్ణారావు బోధించిన విషయాలు తమ జీవితాలను ఎంతో ప్రభావితం చేశాయని అవి కొనసాగించడం వల్లే నేడు సమాజంలో అందరి చేత ప్రశంసలు పొందుతున్నామని గుర్తు చేశారు.

ఇటువంటి సమావేశాల వల్ల పెద్దల గౌరవాలు వారి గొప్పతనము నేటితరం వారసులు తెలుసుకోవడానికి ఒక వారధిగా పనిచేస్తుందని రఘు ప్రస్తావించారు. తాము ఐదు మంది సోదరులమని ఒక సోదరి ఉన్నారని అందరూ కలసి ఒకే నిర్ణయం తీసుకోవడం ద్వారా ఈ సమ్మేళనం కొత్త వైభవాన్ని సంతరించుకుందని దీని ద్వారా ఉమ్మడి కుటుంబాల యొక్క ప్రయోజనము అధికంగా ఉంటుందన్నారు .సమావేశంలో పాల్గొన్న ప్రముఖులను కుటుంబ సభ్యుల తరఫున రఘు కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించుకొని మధ్వమత ఆరాధ్య దైవమైన శ్రీ ఆంజనేయస్వామి అద్భుత విగ్రహాలను భక్తి పూర్వకంగా కానుక రూపములో అందజేసి ఆశీర్వాదాలు పొందారు.

అంతకుముందు రామకృష్ణారావుతో ఉన్న పరిచయాలను దేశ విదేశాలలో ఉన్న కుటుంబ సభ్యులు బంధువులు మరియు మిత్రులు తాలూకు సందేశాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సభ్యులు అందరినీ ఆకట్టుకుంది. వినూత్న రీతిలో రూపొందించిన ఈ పిపిటి కార్యక్రమంతో అందరి స్నేహపూర్వక వాతావరణం నెలకొనడమే కాక ఆశ్చర్యంగాను ఆనందంగానూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పిందంటూ వెంకోబరావు అన్నారు. గత సంవత్సర కాలంగా ఈ కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లుపై ప్రత్యేక దృష్టి సారించామని అందరు సహకారంతో విజయవంతమైందని వెంకోబారావు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో భీమరావు నరసింహారావు, రామచంద్రరావు తోపాటు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. తొలుత రామకృష్ణారావు చిత్రపటానికి అందరూ పుష్పాంజలి సమర్పించి భక్త్యాయాంజలి ఘటించారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే నిధులు కేటాయించాలి - ఆర్‌సిపిఐ డిమాండ్

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : దాదాపు 20 సంవత్సరాలుగా మౌలిక సదుపాయాలు కల్పనకు నోచుకోని తురంగి గ్రామపంచాయతీ బుల్లబ్బారెడ్డి కాలనీలో ప్రజలు అవస్థలు పడుతున్న, ఎన్నిసార్లు ధర్నాలు చేసి వినతి పత్రాలు అందజేసిన నిధులు లేవని చెప్పి అధికారులు తప్పించుకుంటున్నారని రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌సిపిఐ) జిల్లా కమిటీ సభ్యురాలు వడ్లమూరి మంగ తెలిపారు. పిఠాపురం గ్రామపంచాయతీలకు మాత్రమే నిధులు కేటాయిస్తూ కాకినాడ రూరల్ ప్రజలను పట్టించుకోకపోవడంపై మరియు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పనితీరుపై గ్రామ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. డ్రైనేజ్ నిర్మాణాలు చేపట్టాలని, మురికి బ్రతుకులు నుండి విముక్తి కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేకుంటే పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు.



# రాజపాలెం నుండి రామవరం రహదారి తక్షణమే వేయండి



### - మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం,రాజుపాలెం గ్రామం నుండి రామవరం గ్రామం వరకు ఉన్న రహదారిని తక్షణమే వేయాలంటూ మాజీ మంత్రి,జగ్గంపేట నియోజకవర్గ వైసిపి ఇంచార్జి తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తోట రాంజీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక గ్రామ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. చెరువులను తలపించేలా రోడ్డు ఉన్నా సరే, స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పట్టించికోకపోవడంలో ఆంతర్యం ఏంటో అని మాజీమంత్రి, తోట నరసింహం అన్నారు. ఈ ప్రాంత ప్రజల నరకయాతన ఏంటో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు వచ్చినప్పుడు ఈ రోడ్డుపై ప్రయాణిస్తే తెలుస్తుందని అన్నారు. ఈ రోడ్డున అనుకుని సుమారు 15 గ్రామాల ప్రజలు ప్రయాణం కొనసాగిస్తారని, కానీ ఈ రోడ్డుని వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు,నాయకులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని తోట నరసింహం డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రక్క నియోజకవర్గాల్లో రోడ్లన్నీ అప్పటి ఎమ్మెల్యేలు అభివృద్ధి చేస్తే జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న అప్పటి నాయకులు అసమర్థతే వల్లే రోడ్లకు ఈ దుస్థితి పట్టిందని తోట నరసింహం గత ఎమ్మెల్యేను విమర్శించారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల సౌకర్యార్థం ఈ రహదారిని కూటమి ప్రభుత్వం నిర్మించాలని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతూరు సెంటర్లో ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు





**చింతూరు, మేజర్ న్యూస్ :** దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువరానివని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె.అహ్మదాలి పేర్కొన్నారు. బుధవారం చింతూరు మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం మండల కార్యదర్శి ఎస్కే అహ్మదాలి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి రాజీవ్ గాంధీ పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. సాంకేతిక రంగంలో కూడా మన దేశం రాజీవ్ గాంధీ హయాం నుంచే అభివృద్ధి చెందడం ప్రారంభమైందని అన్నారు. రాజీవ్ గాంధీ పాలనలో దళిత, గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టి యుసి మండల అధ్యక్షులు ఎస్కే అక్బర్, నరేష్, బొక్కిలి ప్రసాద్, సోయం కన్నారావు, రవ్వ ప్రసాద్, ఎండి జవహర్, రవి, మాజీ ఎంపీటీసీ సోడే కృష్ణమూర్తి, మహిళా నాయకురాలు జానకి, లక్ష్మి, అశ్విని, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మానేపల్లి భాస్కరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఎం నాయకులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు అగ్రహారం సీపీఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ మానేపల్లి భాస్కర రావు నిన్న మృతి చెందారు అనే విషయం తెలుసుకుని ఆగస్టు 20వ తేదీ బుధవారం సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ మల్లిపూడి కృష్ణమూర్తి, పార్టీ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జువ్వల రాంబాబులు కామ్రేడ్ భాస్కర రావు సతీమణి కామ్రేడ్ మానేపల్లి కృష్ణ వేణి, కుమార్తెలు శేషారత్నం, విజయ లక్ష్మి, కుమారులు కామ్రేడ్ మానేపల్లి రవిశంకర్, ప్రకాష్‌లను పరామర్శించి ఓదార్చారు. కామ్రేడ్ మానేపల్లి భాస్కర రావుకి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

## కానూరు పిహెచ్‌హసి ఆధ్వర్యంలో దోమల దినోత్సవం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె. హేమరాజు ఆధ్వర్యంలో ఆగస్టు 20వ తేదీ బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమం కానూరు కానూరు అగ్రహారం గ్రామాలలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా కానూరు, కానూరు అగ్రహారం గ్రామంలో మురుగు నీటి గుంటలలో గంబూసియా చేపలను వదిలినారు దోమలను వృద్ధి చెందకుండ దోమలు లార్వాలను గంబూసియా చేపలు తినుటవలన దోమలు ఎక్కువగా ఉండుటకొరకు ఈ చేపలను వదలటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. హేమరాజు, కానూరు సర్పంచ్ శ్రీ భావన మధు పూర్ణ చందు, కె. సీతయ్య నాయుడు, వైద్య సిబ్బంది యమ్పి హెచ్ ఈఓ, యమ్. రాజమోహన్, ఏయన్ యమ్ టీ. కోమలి, హెల్త్ అసిస్టెంట్ జి. దుర్గా ప్రసాద్, ఏ. ప్రేమ్ కుమార్, వి. రాజశేఖర్ మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని పుష్పాంజలి కార్యక్రమం

- గంబుసియా చేపల వదిలివేతతో దోమల నియంత్రణ చర్యలు
- డిఎమ్‌హెచ్‌వో డా కె.వెంకటేశ్వర రావు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహిస్తారు. ఆగస్టు 20, 1897లో సికింద్రాబాద్ పరిశోధన సంస్థలో బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ ఆడ ఎనాఫిలిస్ దోమ జీర్ణాశయంలో ప్లాస్మోడియం పరాన్నజీవిని గుర్తించారు. ఈ ఆవిష్కరణ గౌరవార్థం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతీ ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించిందనీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె వెంకటేశ్వర రావు తెలిపారు. బుధవారం ఉదయం రాజవోలు గ్రామంలో చెరువులో గంబుసియా చేపల వదిలివేత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు, జిల్లా మలేరియా అధికారి ఏ. జ్ఞానశ్రీ మరియు సిబ్బంది కలిసి సర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లాలోని చెరువులు, నీటి గుంటల్లో మూడు లక్షల యాభై వేల గంబుసియా చేపలను వదిలి దోమల అభివృద్ధిని నియంత్రించే కార్యక్రమం చేపట్టారు. మలేరియా వ్యాధి పరిశోధనలో రాస్ చేసిన కృషి ఫలితంగా అనేక మందులను అభివృద్ధి చేసి అనేక ప్రాణాలను రక్షించడం సాధ్యమైంది. ఆయనకు 1902లో నోబెల్ బహుమతి ప్రదానం చేయడం జరిగింది. అదేవిధంగా "సర్" బిరుదు ఆయనకు మరింత గౌరవం చేకూర్చింది. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో దోమల వల్ల సంక్రమించే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ ఏటా సుమారు 5 లక్షల మరణాలు మలేరియాతో జరుగుతున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యంతో మలేరియా రహిత భారతదేశం సాధించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్యశాఖ ముందుకు అడుగులు వేస్తోంది.

# ఆదిత్య యూనివర్సిటీలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ - 2025

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం, ఆగస్టు 19, 2025: ఆదిత్య యూనివర్సిటీ, కేసి ఓవర్సీస్ సహకారంతో, విశ్వేశ్వరయ్య భవన్ (ఏ సిటీ సెమినార్ హాల్)లో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫేర్ –2025ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జరిగింది. ఉన్నత విద్యావకాశాలను అన్వేషించాలనుకునే ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ ప్రో–చాన్సలర్ డా. ఎం. శ్రీవాస్ రెడ్డి ప్రారంభించారు. ప్రో వైస్–చాన్సలర్స్ డా. ఎస్. రామశ్రీ, డా. ఎ. రమేష్, డా. రవి , మరియు రిజిస్ట్రార్ డా. సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి గ్లోబల్ అకాడమిక్ అనుభవం ఎంత ముఖ్యమో వారు తమ ప్రసంగంలో వివరించారు. ఈ ఎడ్యుకేషన్ ఫేర్ లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొని, ఉన్నత విద్యావకాశాలు, స్కాలర్‌షిప్‌లు, మరియు కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. పాల్గొన్న విశ్వవిద్యాలయాలు : యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, రివర్‌సైడ్ (అమెరికా),యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్, బాల్టిమోర్ కౌంటీ (అమెరికా), సరీ యూనివర్సిటీ (యుకె), ఎడిన్‌బర్గ్ నాపియర్ యూనివర్సిటీ, స్కాట్లాండ్ (యుకె),యూనివర్సిటీ ఆఫ్ సండర్‌ల్యాండ్ (యుకె),ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ (ఐర్లాండ్),



యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ సిడ్నీ (ఆస్ట్రేలియా),ది యూనివర్సిటీ ఆఫ్ వైకాటో (న్యూజిలాండ్),విద్యార్థులు ఈ ఫేర్ ద్వారా విశ్వవిద్యాలయ ప్రతినిధులతో నేరుగా చర్చించుకొని, అడ్మిషన్ విధానాలు, విద్యావకాశాలు, మరియు భవిష్యత్ కెరీర్ అవకాశాలపై అవగాహన పొందారు. ఇది వారి అకాడమిక్ భవిష్యత్తును సక్రమంగా ప్రణాళిక చేసుకునే ప్రత్యేక వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని డీన్ – కెరీర్ డెవలప్‌మెంట్ డా. జి. సంజీవ్ రావు, డా. టీ. సుమన్ కుమార్, జె.డి. వెంకటేష్, మరియు టి. అంజయ్య సమన్వయం చేశారు. ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి కట్టుబడి, గ్లోబల్ అకాడమిక్ భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ, అంతర్జాతీయ విద్యావకాశాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తూనే ఉంది.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుభందం కాకినాడ జిల్లా రెండవ మహాసభలు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 రెండు రోజుల పాటు జరగనున్నాయని, ఈ సందర్భంగా మహాసభల పోస్టర్ ను స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాసభలు జయప్రదానికి తన వంతు సహకారాలు



పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 23వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన పెద్దాపురంలో జరుగుతున్న సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందించే ఏర్పాటును ఎమ్మెల్యే నెహ్రూ జిల్లా కలెక్టర్ సాగిలి మోహన్ తో చర్చించారు. ఈ సందర్భంగా సంఘం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ, 2020లో జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ తీవ్ర అన్యాయం చేశారన్నారు. అప్పటినుండి ఏ ప్రమాదంలో కార్మికుల చనిపోయినా కార్మికుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, సంక్షేమ బోర్డు పథకాలు అమలులోకి వస్తే కొంతమేర కార్మికుల ప్రయోజనాలు నెరవేరుతాయని, తక్షణం సంక్షేమ బోర్డు అమలకు ఆటంకంగా ఉన్న జగన్ ఉత్తర్యులు 1214 మెమో సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుండి పెండింగ్‌లో ఉన్న క్లైమూల పరిహారాలను కార్మికులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, శ్రీ వినాయక రావులమ్మతల్లి తాపిమేస్త్రి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు, ప్రెసిడెంట్ కొల్లి సత్తిబాబు, సెక్రటరీ కెంగం దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ కెంగం బుజ్జి, జనపరెడ్డి రమణ, పైడి యేసు, రామచంద్రపురం సత్తిబాబు, ఎలక్ట్రిషియన్ సంఘం ఈర్ల శ్రీను, సాయి విజయదుర్గ తాపీ మేస్త్రుల సంఘం ప్రెసిడెంట్ నగమళ్ల అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థుల స్టార్టప్‌లకు అభినందనలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** రాజమండ్రిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ విద్యార్థులు తమ స్టార్టప్‌లను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హైడ్రో ట్రైబ్ ప్రైవేట్ లిమిటెడ్, అకురో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ సి టి టి యం మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహా ఇతర ఆవిష్కరణ త్మక ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించిన విధానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖా మాత్యులు నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిత్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, చైతన్య రాజు,అధికారులు హాజరై స్టార్టప్ స్టాల్స్‌ను సందర్శించి, విద్యార్థుల సృజనాత్మకతను అభినందనలు తెలిపారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం- విద్యతోనే అభివృద్ధి

- ఎస్సై చిన్నబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అలాంటి వివాహాలు ప్రోత్సహించడం నేరమని విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని జడ్డింగి ఎస్ ఐ చిన్న బాబు అన్నారు. బుధవారం మండలంలోని గొబ్బులమడుగు గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.గంజాయి వాడకం, సాగు, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. అక్రమ సారా తయారీ, విక్రయం ఆరోగ్యానికి హానికరమన్నారు.. మంత్రతంత్రాలు నమ్మవద్దని, ఇది మూఢనమ్మకమన్నారు. రోడ్డు నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు.

## ఉపాధి పనులులో అవకతవకలు

- ఆరుగురు సిబ్బంది సస్పెండ్




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 2024–25లో జరిగిన ఉపాధి హామీ పనుల్లో భారీ అవకతవకలు జరిగి ఆరుగురు ఉపాధి సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు డ్వామా పిడీ విద్యాసాగర్ తెలిపారు. 2024–25కు గాను మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక కార్యక్రమం రాజవొమ్మంగిలో మంగళవారం నిర్వహించారు. యంత్రాలుతో పని చేయడం, ఉన్న చెరువుకే మస్టర్ల వేయడం, కొలతల సరిపోకపోవడం, నిధులు దుర్వినియోగం తదితర అవకతవకలకు పాల్ప డినట్లు డిఆర్‌పిలు నివేదిక సమర్పించడంతో ప్రజా వేదికలో కింద్ర, లబ్బర్తి, లాగరాయి గ్రామాలకు చెందిన 3గురు ఫీల్డ్ అసిస్టెంట్లను, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్‌లను, ఈసిని సస్పెండ్ చేసినట్లు పిడి వెల్లడించారు. అలానే లక్షల్లో సొమ్ము రికవరీ చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా2148 పనులు జరగగా 39 కోట్ల 38 లక్షల 4644 మెటీరియల్,రూ 20 కోట్ల 65 లక్షల 57 వేల 559 నిధులు ఖర్చు చేసినట్లు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు డి ఆర్ పిలు గ్రామాలలో ఉపాధి పనులపై సామాజికతకి ( ఆడిట్)నిర్వహించి ప్రతి పంచాయతీలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఉపాధి పనులపై ప్రజాభిప్రాయం సేకరించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.